మౌలిక వసతుల కల్పనకు కృషి

మల్లాపూర్: ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం నాచారం న్యూ అంబేడ్కర్‌నగర్ కాలనీలో రూ.20 లక్షలతో చేపట్టనున్న సీసీరోడ్డు పనులకు స్థానిక కార్పొరేటర్ శాంతిసాయిజెన్‌శేఖర్‌తో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అవసరమైన చోట డ్రైనేజీలు, తాగునీటి లైన్లు, సీసీరోడ్లను వేయిస్తున్నామని తెలిపారు. నమిలికొండ భూపాల్‌రెడ్డి, విఠల్ యాదవ్, బుచ్చన్నగౌడ్; రామకృష్ణ, అశోక్, గణేష్ మంగోల్ శివ, రాంచందర్, మారయ్య, పాండునాయక్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

◆ యాదాద్రి లక్ష్మీనరసింహస్వామిని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి కార్తీకమాసం సందర్భంగా ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి వేదపండితులు ఆశీర్వచనం చేశారు. ఎమ్మెల్యేతో పాటు బీఆర్ఎస్ గ్రేటర్ నేత సాయిజెన్‌శేఖర్, మహేష్‌గౌడ్, భూపాల్‌రెడ్డి, విఠల్‌యాదవ్ ఉన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం..

మల్లాపూర్: తిరుమల మిలీనియం ఫేస్- 2లో నెలకొన్న సమస్యలను తనవంతుగా పరిష్కరిస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం తిరుమల మిలీనియం అపార్ట్‌మెంట్ వాసులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రోడ్లు, డ్రైనేజీ, వీధి లైట్లు తదితర సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. కంపెనీల నుంచి వెలువడే వాయుకాలుష్యం ఎక్కువగా ఉన్న కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, వారితో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు



సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



రామంతాపూర్: భగాయత్ కాలనీలో మౌలిక సదుపాయాల కల్పన, భూగర్భ డ్రైనేజీల సమస్యను ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. దీంతో సీఎం రేవంత్‌రెడ్డి భగాయత్ బస్తీ, కాలనీలో మౌలిక సదుపాయాల కల్పన డ్రైనేజీల నిర్మాణానికి రూ. 52 లక్షలు మంజూరు చేయించారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక బాలకృష్ణ కాలనీలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ.. రాజకీయాలకు తావు లేకుండా నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టడానికి నియోజకవర్గ ఇన్‌చార్జ్ సీఎం దృష్టికి తీసుకెళ్తున్నారన్నారు. టీపీసీసీ అధికార ప్రతినిధి మహ్మద్ తౌఫిక్, మహ్మద్ రఫీక్, శ్రీకాంత్ యాదవ్, సుర్వి మురళీగౌడ్, ఉపేందర్‌రెడ్డి, నామ్‌రాజిరెడ్డి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీహాల్ ప్రారంభం

మేడిపల్లి: పీర్జాదీగూడ మున్సిపల్ కార్పొరేషన్ 3వ డివిజన్ శ్రీసాయి మహదేవ్‌నగర్ కాలనీలో కో- ఆప్షన్ సభ్యులు చిలుముల జగదీశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను ఆదివారం స్థానిక మేయర్ అమర్‌సింగ్‌తో కలిసి నియోజకవర్గం ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్‌యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వజ్రేష్‌యాదవ్ మాట్లాడుతూ.. గతంలో పార్కులు, చెరువుల కబ్జాలకు పాల్పడిన వారిని హైడ్రా చట్టం వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. రూ. 33 లక్షలతో కమ్యూనిటీహాల్‌ను నిర్మించడం అభినందనీయమన్నారు. డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్‌గౌడ్, కార్పొరేటర్ శారదాఈశ్వర్‌రెడ్డి, ఏనుగు సుదర్శన్‌రెడ్డి ,తుంగతుర్తి రవి, దర్గాదయాకర్‌రెడ్డి పాల్గొన్నారు.


ప్రారంభోత్సవంలో పాల్గొన్న మేయర్ అజయ్‌యాదవ్

ప్రారంభోత్సవం

బోడుప్పల్: 15వ డివిజన్ పరిధిలో టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్‌యాదవ్, బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్‌యాదవ్ అభిరుచి హోటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆరోగ్యవంతమైన జీవితం కోసం రుచికరమైన, పోషకవిలువలున్న ఆహారం తీసుకోవాలని సూచించారు. డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిశోర్‌గౌడ్, బోడుప్పల్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహారెడ్డి, కార్పొరేటర్లు హేమలతా జంగారెడ్డి, నేతలు గుర్రాల వెంకటేష్‌యాదవ్, వెంకటేష్‌గుప్తా, హరినాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


కమ్యూనిటీహాల్‌ను ప్రారంభిస్తూ..

విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తాం


ఫిర్యాదులు తీసుకుంటున్న అధికారులు

మేడ్చల్‌రూరల్: విద్యుత్ వినియోగదారులకు ఇబ్బందులు కలగకుండా విద్యుత్ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించి మెరుగైన సేవలు అందిస్తామని మేడ్చల్ ట్రాన్స్‌కో ఎండీ రాజమల్లేష్ అన్నారు. మేడ్చల్ పారిశ్రామికవాడలోని విద్యుత్ కార్యాలయంలో ఆదివారం విద్యుత్ వినియోగదారుల సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పలువురు విద్యుత్ సమస్యలు తీర్చాలంటూ ఫిర్యాదులు అందజేశారు. ప్రధానంగా ఇళ్లపై ఇంటి సమీపంలో ఉన్న విద్యుత్ తీగలను తొలగించాలని, అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటుచేసి లో ఓల్టేజీ సమస్య తీర్చాలన్నారు.


ఘట్‌కేసర్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఏడీఈ విజయ్‌కుమార్‌రెడ్డి

సిబ్బంది సకాలంలో స్పందించి సమస్యలు పరిష్కరించేలా కృషి చేయాలని కోరారు. ఏఈ రాంబాబు, సిబ్బంది ఉన్నారు.

దరఖాస్తుల స్వీకరణ..

ఘట్‌కేసర్: విద్యుత్ వినియోగదారుల సమస్యలు పరిష్కరిస్తామని ఏడీఈ విజయ్‌కుమార్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ సబ్ డివిజన్ విద్యుత్ కార్యాలయంలో ఆదివారం వినియోగదారులు దినోత్సవం నిర్వహించారు. విద్యుత్ సమస్యలపై మొత్తం 13 దరఖాస్తులను స్వీకరించారు.

బీజేపీ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన


ఉత్తమ్‌నగర్‌లో బీజేపీ సభ్యత్వ నమోదులో బీజేపీ నేతలు

గౌతంనగర్: బీజేపీ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన లభిస్తుందని గౌతంనగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు ఎస్. లక్ష్మణ్ రావు అన్నారు. సభ్యత్వ నమోదులో భాగంగా ఆదివారం డివిజన్ పరిధిలోని ఉత్తమ్‌నగర్, దయానంద్‌నగర్ తదితర ప్రాంతాల్లో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన ఇంటింటికి తిరుగుతూ బీజేపీ సభ్యత్వ నమోదును చేపట్టారు. పార్టీ నేతలు బండారి రవి, బలరామ్, బాలు తదితరులు పాల్గొన్నారు.

సామూహిక సత్యనారాయణ వ్రతం


స్వామివారి వ్రతంలో పాల్గొన్న భక్తులు

అల్వాల్: వినాయక్‌నగర్ డివిజన్ పరిధి ఆర్కేహెచ్ కాలనీలో అష్టలక్ష్మి దేవాలయంలో కమిటీ సభ్యులు రాజారెడ్డి, జయశ్రీ దంపతుల ఆధ్వర్యంలో సత్యనారాయణస్వామి వ్రతం భక్తిశ్రద్ధలతో నిర్వహించగా.. 108 జంటలు పాల్గొన్నాయని తెలిపారు. డాక్టర్ రామకృష్ణ ఆచార్యులు, అర్చకులు నాగరాజు తదితరులున్నారు.

బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనం

మల్లాపూర్: బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ఆధ్వర్యంలో బ్రహ్మణ ఆత్మీయ సమ్మేళనం, కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని మల్లాపూర్ వీఎన్ఆర్ గార్డెన్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఐటీమంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బ్రాహ్మణులంతా కలిసి ఒక చోటా కార్తీక వన భోజనాలు చేయటం ఐక్యతకు ప్రతీక అని అన్నారు. ఐకమత్యంతో ఏదైనా సాధించవచ్చని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ వాణీ, సముద్రాల వేణుగోపాల్‌చారి, టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

నత్తనడకన రైల్వే వంతెన నిర్మాణ పనులు


ఘట్‌కేసర్‌లో జేఏసీ ఆధ్వర్యంలో నిరసన

ఘట్‌కేసర్: నత్తనడకను తలపిస్తున్న రైల్వే వంతెన పనుల నిర్లక్ష్యంపై జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వంతెన వద్ద నుంచి అంబేడ్కర్ చౌరస్తా వరకు నిరసన ర్యాలీ చేపట్టి అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. పలువురు మాట్లాడుతూ.. దశాబ్దకాలంగా వంతెన పనులు కొనసాగుతుండటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. తక్షణమే నిధులు మంజూరు చేసి వంతెన పనులు పూర్తి చేయాలన్నారు. జేఏసీ చైర్మన్ లక్ష్మారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మాధవరెడ్డి, మాజీ ఎంపీపీలు శ్రీనివాస్‌గౌడ్, సుదర్శన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్ స్థానికులు పాల్గొన్నారు.

17న కరాటే పోటీలు

బోడుప్పల్: చెంగిచర్ల విద్యాజ్యోతి ఉన్నత పాఠశాలలో ఈనెల 17న 11వ ×నేషనల్ ఓపెన్ టు ఆల్ స్టైల్స్ కుంగ్‌ఫ్యూ×, కరాటే చాంపియన్‌షిప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ నంద ప్రసాద్ యాదవ్ వెల్లడించారు. ఆదివారం బోడుప్పల్‌లో ఆయన మాట్లాడుతూ.. ఈ పోటీల్లో పాల్గొనే విద్యార్థులు ఈనెల 10వ తేదీ లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఇతర సమాచారం కోసం 9676900537, 9948640503.

చెడు వ్యసనాలపై పోరాటం

ఘట్‌కేసర్: మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఎంత ముఖ్యమో మాదక ద్రవ్యాల వ్యసనాలపై పోరాటం చేయడం అంతే ముఖ్యమని జిల్లా సంక్షేమ అధికారి శారద అన్నారు. ఘనాపూర్‌లోని కొమ్మూరి ప్రతాపరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఆదివారం మాదక ద్రవ్యాల వినియోగంపై కలిగే అనర్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చెడువ్యసనాలతో ఆరోగ్యంతో పాటు ఆర్థికంగా జీవితంలో దిగజారిపోతారన్నారు. వీటిపై ప్రజలకు అవగాహన పెంచాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. జిల్లా వైద్యాధికారి ఇశయ్య, ప్రతిమా, కేపీఆర్ఐటీ డైరెక్టర్ భట్టాచార్య, ఎస్సై శేఖర్, రఘురాంరెడ్డి, కళాశాల అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న వృద్ధురాలి మృతి

ఘట్‌కేసర్: ఆటోతో యాక్టీవాను ఢీకొన్న ఘటనలో గాయపడి చికిత్స పొందుతున్న వృద్ధురాలు మరణించిన ఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ పరుశురాం తెలిపిన వివరాల ప్రకారం.. ఘట్‌కేసర్ పట్టణం ఈడబ్ల్యూఎస్ కాలనీకి చెందిన కుంభం రాములమ్మ(95)ఆదివారం ఉదయం ఇంటి ముందు కూర్చొని ఉంది. అదే కాలనీకి చెందిన మహ్మద్‌ఖాజా గరీబ్ నవాబ్ ఇంటి ముందున్న యాక్టీవాను ఢీ కొట్టడంతో ఆ వాహనం ఆమెపై పడింది. గాయపడిన ఆమెను మేడిపల్లిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం మృతి చెందింది. పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

శబరికి అయ్యప్పల పాదయాత్ర


అయ్యప్పస్వాములతో ఎమ్మెల్యేలు రాజశేఖర్‌రెడ్డి, మల్లారెడ్డి

మల్కాజిగిరి: నగరం నుంచి శబరిమలకు పాదయాత్ర చేపట్టిన అయ్యప్ప స్వాములకు మల్కాజిగిరి,మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యేలు మర్రి రాజశేఖర్‌రెడ్డి, మల్లారెడ్డిలు కర్నూల్ జిల్లా దూపాడు వద్ద కలిసి సంఘీభావం తెలిపారు. వారు మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలోని అయ్యప్పస్వాములు వేణుగోపాల్ గురుస్వామి ఆధ్వర్యంలో పాదయాత్ర చేస్తున్నారని, అయ్యప్ప దీక్ష కఠినతరమైనా దీక్ష తీసుకున్న వారికి క్రమశిక్షణ, నైతిక విలువలు, సేవాభావాన్ని నేర్పిస్తాయన్నారు.

బీరప్ప దేవాలయంలో అలయ్ బలయ్


కార్యక్రమంలో పాల్గొన్న కురుమసంఘం సభ్యులు

మల్లాపూర్: దీపావళి పండుగను పురస్కరించుకుని సూర్గం రాజేష్ ఆధ్వర్యంలో మల్లాపూర్ బీరప్ప దేవాలయం వద్ద అలయ్ బలయ్ కార్యక్రమం నిర్వహించారు. గొంగడి, రుమాళ్లు కప్పి అందరిని సత్కరించారు. రేపూరి కిష్టయ్య, మల్లేష్, బక్కయ, గట్టయ్య, శ్రీనివాస్, పర్వతాలు మల్లేష్, వీరేష్, శ్రీశైలం, వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

కురుమ సామాజికవర్గ అభివృద్ధికి కృషి


ఎంపీ ఈటల రాజేందర్‌తో కురుమ సంఘం నేతలు

రామంతాపూర్: ఉప్పల్ కురుమ సంఘం నూతనంగా ఎన్నికైన కమిటీ మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను ఆదివారం కలిసి గొంగడి, రుమాలతో సత్కరించి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కురుమ సామాజిక వర్గం రాజకీయంగా, ఆర్థికంగా ఎదగడానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బీజేపీ రాష్ట్ర నాయకులు గౌరిగే కృష్ణ, కురుమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గౌరిగే మల్లేష్, రాజు, వెలుగుగుట్ట దేవస్థానం చైర్మన్ రఘు, జంగయ్య పాల్గొన్నారు.

బతుకమ్మ కొలను పరిశీలన

మౌలాలి : బీహార్ ప్రాంత వాసులు నిర్వహించుకునే ఛట్ పూజ ఈనెల 7న ఉండటంతో బండచెరువు వద్ద బతుకమ్మ కొలను పరిశుభ్రత పనులను వినాయక్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి పరిశీలించారు. శుభకార్యానికి కొలను అందేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులకు సూచించారు.


పరిశీలిస్తున్న కార్పొరేటర్ రాజ్యలక్ష్మి


వేడుకల్లో పాల్గొన్న మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్


సదర్ ఉత్సవాల్లో రాధాకృష్ణయాదవ్

సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సదర్

మల్కాజిగిరి: నేరెడ్‌మెట్ యాదవసంఘం ఆధ్వర్యంలో సదర్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్, మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. యాదవులు నమ్మకానికి ప్రతీకగా నిలుస్తారని, పశుసంపదపై వారికి ఎక్కువ ఆప్యాయత ఉంటుందన్నారు. యాదవులతో కలిసి పాలవ్యాపారం చేశామని వారితో కుటుంబ సాన్నిహిత్యం ఉందని చెప్పారు. సుందర్ యాదవ్, రాధాకృష్ణయాదవ్, రాజుయాదవ్, సర్వేష్, చిన్న పాల్గొన్నారు.

రామంతాపూర్: ఉప్పల్‌హిల్స్‌లో యాదవ సంఘం నేత నవీన్‌యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ ఉత్సవాల్లో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా సదర్ ఉత్సవాలు ప్రతీకగా నిలుస్తాయన్నారు. అనంతరం ఆయన దున్నరాజుల విన్యాసాలు యువకుల నృత్యాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో కుమార్, శివ, శ్రీనివాస్‌రెడ్డి, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


సదర్ వేడుకల్లో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, నందికటి శ్రీధర్

వినాయక్‌నగర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో..

మౌలాలి : వినాయక్‌నగర్ యాదవ్ సంఘం ఏర్పాటు చేసిన సదర్ సమ్మేళనంలో పాల్గొన్న యాదవ్ సంఘం సభ్యులు ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో అశోక్‌యాదవ్, లక్ష్మణ్, శ్రీనివాస్, ఒగ్గు శేఖర్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

గౌతంనగర్: డివిజన్ పరిధిలోని మిర్జాల్‌గూడలో శ్రీకాంత్‌యాదవ్ ఆధ్వర్యంలో సదర్ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా దున్నల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. యాదవులు జంగాల శ్రీరామ్‌యాదవ్, యాదవ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.


మిర్జాల్‌గూడలో..